క్లుప్తంగా

రశీదులు తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారి గోపాల్

కొత్తూరు: ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే రైతులు సంబంధిత దుకాణం నుంచి తప్పక రశీదులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంటల దిగుబడి పూర్తయ్యే వరకు వాటిని భద్రపర్చుకోవాలని సూచించారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే ముందు ప్యాకెట్లపై తయారీ, గడువు తేదీలను గమనించాలని చెప్పారు. సీల్డు ప్యాకెట్లలో నాణ్యమైన, గుర్తింపు ఉన్న పరిశ్రమల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.

హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి



పోస్టర్లు, సిక్టర్లను ఆవిష్కరిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలో నిర్వహించే శోభాయాత్రకు సంబధించిన బైక్ స్టిక్కర్లు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఐక్యతను చాటాలని అన్నారు. ఈ శోభాయాత్ర విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4గంటలకు పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరి, హన్మత్‌రెడ్డి, వినయ్ కుమార్, రుషికేష్, దిలీప్‌రెడ్డి, రాఘవేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి పండుగ



పూజలు చేస్తున్న మధుసూదన్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు

షాబాద్: మండల పరిధిలోని నాన్‌ంధార్‌ఖాన్ పేట్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సావాలకు మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ లింగం, ఎంపీటీసీ మాజీ సభ్యులు పొన్న వెంకట్‌రెడ్డి, అశోక్, మాజీ సర్పంచ్‌లు జనార్ధన్‌రెడ్డి, ఖాజా మియా, నాయకులు లింగారెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, చెన్నయ్య, రాజుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుభాశ్‌రెడ్డి, గౌరీ, శేఖర్ తదితరులున్నారు.

ఎనిమిది దుకాణాల అద్దెకు వేలం

చేవెళ్ల: చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలోని ఎనిమిది దుకాణాలు వేలం వేయనున్నట్లు.. ఏడాదిపాటు అద్దెకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి మహేందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న నాలుగు కమర్షియల్ దుకాణాలు, నాలుగు రైతు బజార్ దుకాణాలకు సంబంధించి టెండర్ల ద్వారా అద్దెకు ఇచ్చేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 27 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. రూ.వేయి చెల్లించి మార్కెట్ కార్యాలయంలో దరఖాస్తు ఫారంలు లభిస్తాయని చెప్పారు. దరఖాస్తుదారులు టెండర్లలో పాల్గొనేందుకు కమర్షియల్ దుకాణాలకు రూ.50 వేలు, రైతు బజారు దుకాణాలకు రూ.25వేలు మార్కెట్ కార్యదర్శి చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చేవెళ్ల పేరిట డీడీ తీసి 28వ తేదీ సాయంత్రం లోపు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 28న చేవెళ్ల మార్కెట్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేలం ఉంటుందని చెప్పారు. వివరాలకు చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత

కద్తాల్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు.



మార్కెట్‌లో అల్లనేరేడు పండ్ల విక్రయం



రోడ్డు పై అల్లనేరేడు పండ్లు అమ్ముతున్న వ్యాపారి

ఆరోగ్య ప్రదాయిని.. అల్లనేరేడు

- షుగర్‌కు దివ్య ఔషధం
- మార్కెట్లో జోరుగా విక్రయాలు

షాద్‌నగర్: అల్లనేరేడును ఔషద ఫలంగా పిలుస్తారు.. వేసవిలో మనకెంతో ఉపయోగపడే పండ్లలో వగరు. తీపి, పులుపు మేళవింపు రుచితో ఉన్న అల్లనేరేడు పండ్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వేసవిలో వేడిమి నుండి ఉపశమనం, చలువను అందిస్తాయి. ఆకలి పుట్టిస్తాయి, పైత్యాన్ని తగ్గిస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది దివ్య ఔషధంగా పనిచేస్తుంది. గుండె రక్తంలోని ఉష్ణాన్ని హరిస్తుందని వైద్యులు చెబుతున్నారు. సీజనల్‌గా లభించే ఈ పండ్లు తినేందుకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు.

ఉపయోగాలు

- అల్లనేరేడు పండ్లతో పాటు ఆకులు, కాండం కూడ ఔషధంగా ఉపయోగపడుతుంది.
- సూక్ష్మ క్రిములు దరి చేరవని శుభకార్యాల్లో అల్లనేరేడు ఆకులను కడతారు.
- అల్లనేరేడు చెక్క నుంచి తీసిన కషాయం అతిసారం, విరోచనాలు, జ్వరాన్ని తగ్గిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.
- సీ–విటమిన్ పుష్కలంగా ఉండటంతో షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ పండ్లు తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.
- అల్లనేరేడు పండ్ల విత్తనాలు ఎండ బెట్టి చూర్ణం చేసి తీసుకుంటే మధుమేహం నివారించవచ్చని, నోటి దుర్వాసన పోతుందని, పండ్ల చెట్టు పుల్లలతో పండ్లు తోమితే చిగుళ్ల ఆరోగ్యంగా ఉంటాయి.

అందుబాటులో హైబ్రీడ్ మొక్కలు

ప్రస్తుతం అల్లనేరేడుకు సంబంధించిన మొక్కలు మార్కెట్‌లో పుష్కలంగా లభిస్తున్నాయి. ఇళ్లలో, పెరట్లలో, వ్యవసాయ క్షేత్రాల్లో నాటేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కొందరు తోటలా పెంచేస్తున్నారు. గతంలో అల్లనేరేడు చెట్లు అంటే పెద్ద పెద్దగా కనిపించేవి. ప్రస్తుతం మార్కెట్‌లో హైబ్రీడ్ మొక్కలు లభిస్తున్నాయి. అల్లనేరేడు పండ్లకు మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉండటంతో చాలా మంది రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో విధిగా ఈ పండ్ల చెట్లను నాటుతున్నారు.



చెట్టుకు కాసిన అల్లనేరేడు పండ్లు

కేజీకి రూ.200

షాద్‌నగర్ ప్రాంతంలో రైతులు మామిడి, జామ తోటల్లో అల్లనేరేడు చెట్లను సైతం పెంచుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఈ పండ్లు అధికంగా లభిస్తున్నాయి. ప్రస్తుతం అల్లనేరుడు పండ్ల దిగుబడి ప్రారంభమయింది. రోడ్ల వెంట ఎక్కడ చూసినా గంపల్లో, తోపుడు బండ్లపై అల్లనేరేడు పండ్లను విక్రయిస్తున్నారు. కేజీ పండ్లు రూ.200 వరకు ధర పలుకుంది.

ఆరోగ్యానికి మేలు



సీజనల్‌గా వచ్చే అల్లనేరుడు పండ్లు అంటే చాల ఇష్టం. ఈ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మార్కెట్‌లో ధర ఎక్కువైనా సీజనల్‌గా వచ్చే పండ్లను కొనుగోలు చేస్తాం.

– శ్రీకాంత్, షాద్‌నగర్

విధిగా తీసుకుంటాం



అల్లనేరేడు పండ్లలో ఔషధ గుణాలు ఉంటాయి. సీనల్ పండ్లు తినాలని వైద్యులు చెబుతుంటారు. అల్లనేరేడు పండ్లు ఆరోగ్యానికి మేలు చేకూరుస్తాయి. దీంతో విధిగా సీజనల్ పండ్లు తింటాను.

– నర్సింహ, షాద్‌నగర్

ట్రాన్స్‌కో అధికారులకు కొత్త ఫోన్ నంబర్లు

షాద్‌నగర్ రూరల్: ట్రాన్స్‌కో అధికారులు ఫోన్ నంబర్లు మారినట్లు ట్రాన్స్‌కో పట్టణ ఏఈ వినోద్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ టౌన్ సబ్‌స్టేషన్ 87124 70159, ఫరూఖ్‌నగర్ సబ్ స్టేషన్ 87124 70190, మొగిలిగిద్ద సబ్ స్టేషన్ 87124 70193 నంబర్లలో సంప్రదించాలన్నారు.

అధికారి	ఫోన్ నంబర్
షాద్‌నగర్ డీఈ	87124 70169
ఏడీఈ	87124 70170
షాద్‌నగర్ టౌన్ ఏఈ	87124 70171
షాద్‌నగర్ రూరల్ ఏఈ	87124 70172
కొందుర్గు ఏఈ	87124 70173
జిల్లేడు చౌదరిగూడ ఏఈ	87124 70199
కొత్తూరు ఏఈ	87124 70174
కేశంపేట ఏఈ	87124 70175
నందిగామ ఏఈ	87124 70178

మొయినాబాద్ అధికారుల ఫోన్ నంబర్లు

మొయినాబాద్: విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. గతంలో ఉన్న ఫోన్ నంబర్ల స్థానంలో ప్రభుత్వం కొత్త నంబర్లు కేటాయించింది. ఇబ్రహీంబాగ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారిన విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు గమనించాలని అధికారులు కోరారు.

అధికారి		ఫోన్ నంబర్
డీఈ	ఇబ్రహీంబాగ్	87124 69551
ఏడీఏ	మోకిల	87124 69554
ఏఈ	మొయినాబాద్	87124 69559
ఏఈ	చిలుకూరు	87124 69565

పేదలకు ఇళ్లు ఎప్పుడు ఇస్తారు

సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి

చేవెళ్ల: పేదలకు ఇళ్లు ఎప్పుడిస్తారో చెప్పాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి, ఏఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్నా నేటికి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేదన్నారు. రైతు భరోసా రాలేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వెంటనే రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రామ కమిటీ సభ్యులుగా వినోద, రుక్కమ్మ, కృష్ణవేణి, రాములమ్మ, నరేశ్, మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



సీపీఐ దేవునిఎర్రవల్లి కమిటీతో సత్తిరెడ్డి

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కాంగ్రెస్ చేవెళ్ల నియోజవకర్గ ఇన్‌చార్జి భీంభరత్

షాబాద్: సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు మేలు చేకూతుందని కాంగ్రెస్ నియోజకవకర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డికి మంజూరైన రూ.60వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం బాధ్యతగా తీసుకుంటామని చెప్పారు. టీపీసీసీ కార్యదర్శి సతీష్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెంటారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, యూత్ అధ్యక్షుడు సురేందర్, మల్లేష్ బందయ్య, నవీన్ ఉన్నారు.

56 మంది బాధితులకు..

మొయినాబాద్ రూరల్: అర్హులైన పేదలందరికీ సీఎంఆర్ఎఫ్ అంజేస్తున్నామని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో 56 మంది బాధితులకు మంజూరైన రూ.4.85లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య, భిక్షపతి పాల్గొన్నారు.



బాధితుడికి చెక్కు అందజేస్తున్న భీంభరత్

‘ఇందిరమ్మ ఇళ్ల’తో సొంతింటి కల సాకారం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదలకు సొంతింటి కల సాకారమవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ఆర్థిక వ్యవస్థలను పూర్తిగా చిన్నా భిన్నం చేసిందని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట ప్రభుత్వం ముందుకు సాగుతూ పారదర్శకమైన పాలనను అందిస్తోందన్నారు. గత పాలకులు డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, విశ్వం, రఘు నాయక్, చెన్నయ్య, తిరుపతిరెడ్డి, జమ్మద్‌ఖాన్, శ్రావణి, ఇబ్రహీం, బస్వం, శ్రీకాంత్‌రెడ్డి, అప్పి, సత్తయ్య, ఖదీర్, మోహన్, ప్రవీణ్, సీతారాం, వాసు, శివకుమార్, మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చేవెళ్ల: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు



షాద్‌నగర్: రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, నాయకులు



మొయినాబాద్‌రూరల్: రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న భీమ్‌భరత్, సతీష్ తదితరులు

కమ్యూనికేషన్ విప్లవ పితామహుడు రాజీవ్‌గాంధీ

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి కమ్యూనికేషన్ విప్లవపితామహుడు పేరొందిన నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవభారత నిర్మాత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, డైరెక్టర్లు, నాయకులు పామెన మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వీరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భీమయ్య, వెంకటేశంగుప్తా, బల్వంత్‌రెడ్డి, శివకుమార్, రాములు, మల్లేశ్, శంకర్, పాండు, నరేందర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

సేవలు చిరస్మరణీయం

షాద్‌నగర్: ప్రధానిగా భారత రత్న రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘతన రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, జమ్మద్‌ఖాన్, ఇబ్రహీం, ముబారక్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ పార్టీ కార్యాలయంలో..

షాబాద్: భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయమని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కారక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్‌లు నర్సింలు, రవీందర్‌నాయక్, మహేందర్‌గౌడ్, ఖాజామియా, నాయకులు సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లేష్, రఫిక్, శేఖర్, శ్రీనివాస్, కిషోర్‌నాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



షాబాద్: నివాళి అర్పిస్తున్న గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు

నవ భారత నిర్మాత

మొయినాబాద్‌రూరల్: నవ భారత నిర్మాత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాలె యాదయ్యతో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి పాల్గొని పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ మత్స్యకార చైర్మన్ మహేందర్‌ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, రాజుగౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ ఆధ్వర్యంలో..

ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి భీమ్‌భరత్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డిలు అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా హిమాయత్‌నగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య, అశోక్‌యాదవ్, సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి, భద్రప్ప, కృష్ణారెడ్డి, కేబుల్ రాజు, రమేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తుదారులందరినీ అర్హులుగా గుర్తించాలి

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శివాజీ

కేశంపేట: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారందరినీ అర్హులుగా గుర్తించాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మూల్మంకార్ శివాజీ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టేందుకు అందరితో రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తులను స్వీకరించిందని ఆరోపించారు. అర్హుల ఎంపికకు సిబిల్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకోవడం సరికాదన్నారు. లబ్ధిదారుల ఎంపిక అయోమయంగా మారిందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే బీజేవైఎం పెద్ద ఎత్తున పోరాడుతుందన్నారు.

ఓర్వలేకే విమర్శలు

పీసీసీ అధికార ప్రతినిధి సతీశ్

మొయినాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం పాలన చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్ల గురించి విస్మరించడం నేడు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. అంగన్ వాడీ టీచర్ల వేతనాలు రూ.10వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతీ నెల 1వ తేదీన వేతనాలు అందజేయడంతో బీజేపీ, బీఆర్ఎస్‌లు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.